

సభాస్థలి వద్ద ల్యాండ్ అవుతున్న హెలికాప్టర్

## జడ్చర్లకు వరాల జల్లు..

జడ్చర్ల, అక్టోబర్18 : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం జడ్చర్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో జడ్చర్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. పాలమూర్,రంగారెడ్డి ప్రాజెక్టులో ముంపుకు గురైన నిర్వాసితులకు ఎన్నికలు ముగిసిన వెంటనే నష్టపరిహారాన్ని అందించటం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే పోలేపల్లి సెజ్‌లో మరిన్ని పరిశ్రమలు తీసుకరావటంతో పాటు జడ్చర్లను ఐటీ హాబ్‌గా తీర్చిదిద్దే బాధ్యత నాదేనని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జడ్చర్లలో ట్రాఫిక్, రూరల్ పోలీసుస్టేషన్ల ఏర్పాటుకు జి.వో ఇస్తానని హామీ ఇచ్చారు. పాలమూర్ ప్రాజెక్టు పూర్తి చేసి పాలమూర్‌ను పాలుగారే జిల్లాగా మారుస్తానని చెప్పారు. రాబోవు రోజుల్లో పాలమూర్ జిల్లా రూపురేఖలు మారి లక్ష్మీ అమ్మవారు తాండవం చేసినట్లు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరిక మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు ఇస్తూ జడ్చర్లకు వరాలు కురిపించటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉత్సాహం రెట్టింపైంది. బీఆర్ఎస్‌శ్రేణులు ఆనందంతో సభ ప్రాంగణం చప్పట్లు, కేరింతలు మారుమ్రోగాయి.








సభా వేదిక వద్ద పాటలతో ఉర్రూతలూగిస్తున్న గాయకులు



సభకు వస్తున్న గిరిజన మహిళలు



### సభ సైడ్‌లైట్స్..

- సాయంత్రం 4:16 గంటలకు హెలికాప్టర్‌లో సీఎం కేసీఆర్ జడ్చర్లకు రాక
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులతో కలిసి హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక బస్సులో సభకు..
- 4:20 గంటలకు సభా ప్రాంగణానికి చేరిక
- సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వాగతం
- సభా వేదికపై ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రసంగం
- 4:30 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభం
- 4:49 గంటలకు ప్రసంగం ముగింపు
- 5:01 గంటలకు హెలీప్యాడ్ వద్దకు చేరిక
- హెలిప్యాడ్ వద్ద మంత్రితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులతో 9 నిమిషాలపాటు మాట్లాడిన కేసీఆర్
- ఆ తర్వాత సీఎం కేసీఆర్‌కు ఘనంగా వీడ్కోలు
- 19 నిమిషాలపాటు ప్రసంగంతో ఆకట్టుకున్న కేసీఆర్




సభావేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



సభా ప్రాంగణంలో నృత్యం చేస్తున్న మహిళలు



తల్లి భుజాలపై ఎక్కి సీఎం కేసీఆర్ సభకు వస్తున్న చిన్నారి

- అట్టహాసంగా ప్రజా ఆశీర్వాద సభ
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘన స్వాగతం
- జనం గుండెలనిండా.. గులాబీ జెండా..
- వేలాదిగా తరలొచ్చిన పార్టీశ్రేణులు, జనాలు
- గ్రామాల నుంచి దారులన్నీ సభ వైపే..
- పాలమూరును పాలుగారే జిల్లాగా మార్చుతాం
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

# జజ్జనకరి జనాలే..




జ గుండెల నిండా.. గులాబీ జెండానే.. పల్లెల నుంచి వచ్చే దారులన్నీ సభ వైపే సాగాయి.. ఉమ్మడి జిల్లాలో ఎన్నికల శంఖారావాన్ని సీఎం కేసీఆర్ పూరించగా.. గులాబీదళం గర్జించింది. సమరానికి సై అన్నది.. ప్రజా ఆశీర్వాద సభ జనజాతరైంది. మహిళలు బతుకమ్మలతో ర్యాలీగా వచ్చి ఆటాపాటలతో అలరించారు.. యువత ఈలలు, డ్యాన్స్‌లతో హోరెత్తించింది.. జై కేసీఆర్ అంటూ నినదించారు.. వేలాదిగా తరలొచ్చిన ప్రజలు, నాయకులతో జడ్చర్ల గులాబీమయమైంది.. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ సాగుజలాల రాకతో రైతుల మొఖాలు ఇప్పడిప్పడే తెల్లగవుతున్నాయన్నారు. ఇదంతా కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించామని చెప్పారు. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల వద్ద మోటర్లు బిగిస్తున్నారు.. మూడు, నాలుగు నెలల్లో నీళ్లను కండ్ల చూస్తామని, దీంతో కరువన్నది కన్నెత్తి చూడకుండా చూస్తామని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో సాగునీరు పారించి పాలుగారే జిల్లాగా మార్చుతామని స్పష్టం చేశారు. సీఎం ప్రసంగాన్ని జనం ఆసక్తిగా తిలకించారు.



సభకు హాజరైన ప్రజలు



సభా ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పొలం గట్ల వెంట గులాబీ జెండాలతో సభకు వస్తున్న మహిళలు



సభా ప్రాంగణంలో నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు



24 గంటల కరెంట్ కావాలంటూ నినదిస్తున్న ప్రజలు



చేతి కర్ర సాయంతో సభకు వస్తున్న వృద్ధుడు